




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 149 ఆదివారం 1-06-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


## ఉత్తమ్‌వి అన్నీ ఉత్త మాటలే..

### వందశాతం రుణమాఫీ ఎక్కడ?

**మహేశ్‌కుమార్ గౌడ్‌వి చిల్లర వ్యాఖ్యలు: హరీశ్‌రావు**



**సిద్దిపేట రూరల్, హైదరాబాద్, మే 31:** కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులు రెండు పంటలు పండించుకుంటుంటే, కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేసేవాళ్లు కొందరు ఏం తింటున్నారో అర్థం కావడం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సిద్దిపేట రూరల్ మం డలం రాఘవాపూర్‌లో, నారాయణరావుపేట మండలం గుర్రాలగొందిలో బోనాల ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాళేశ్వరంతో ఎలాంటి ఉపయోగం జరగలేదని ఉత్తి మాటలు చెబుతున్న ఉత్తమ్ కుమార్‌రెడ్డికి మండుటెండల్లో మత్తళ్లు దుంకుతున్నా, చెరువుల్లో నీళ్లు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ఏ ఒక్క గ్రామంలోనూ వంద శాతం రుణమాఫీ చేయలేదన్నారు. రుణమాఫీ విషయంలో ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరిన సీఎం పత్తాలేదని విమర్శించారు. కాగా, పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉండి మహేశ్ కుమార్ గౌడ్ చేస్తున్న చిల్లర వ్యాఖ్యలను తీవ్రం గా ఖండిస్తున్నట్లు హరీశ్ రావు ఎక్స్‌లో పేర్కొన్నారు.

## జాతీయ వీరత్వానికి చిహ్నంగా సింధూరం..

### ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



**భోపాల్:** సింధూరం సంప్రదాయకంగా వివాహ బంధానికి చిహ్నమైనప్పటికీ, ఇప్పుడు అది నారీ శక్తి జాతీయ వీరత్వానికి చిహ్నంగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్?ను ఉదహరిస్తూ ఇది భారతీయ మహిళల ధైర్యం, శక్తి, సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన చెప్పారు. మధ్యప్రదేశ్ భోపాల్‌లో శనివారం నిర్వహించిన మహిళా శక్తీకరణ మహా సమ్మేళనంలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. దేవి అహల్యాబాయి హోల్కర్ 300వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. దేవుని ఆరాధన, ప్రజల సేవకు దేవి అహల్యాబాయి ఎలాంటి భేదం చూపలేదని ప్రధాని మోదీ అన్నారు. ఆమె పేదల జీవితాల్లో పురోగతి కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని చెప్పారు. కాశీలో సేవ చేసే అవకాశం నాకు లభించడం సంతోషకరమన్నారు. అక్కడే అహల్యాబాయి అభివృద్ధి పనులకు మొదట పునాది వేశారని మోదీ గుర్తు చేసుకున్నారు. ఆమె మహిళలను చేనేత రంగంలో శక్తివంతం చేశారని, నీటి సంరక్షణతో రైతులు ఎక్కువ ఆదాయం పొందేలా సహాయపడ్డారని వెల్లడించారు. స్త్రీలకు కూడా ఆస్తి హక్కులు ఉండాలని, భర్తలు అకాల మరణం చెందినా తిరిగి వివాహం చేసుకోవచ్చని అహల్యా ఆ కాలంలో చెప్పారని మోదీ అన్నారు. అహల్యాబాయి గిరిజన సమూహాల కోసం కూడా కృషి చేశారని, వారికి వ్యవసాయ భూములు కేటాయించి అభివృద్ధికి తోడ్పడ్డారని ప్రధాని అన్నారు. జూనాగఢ్ నుంచి కుటుంబాలను మహేశ్వర్‌కు తీసుకొచ్చి, మహేశ్వరీ చీరల తయారీలో నైపుణ్యం నేర్పించారన్నారు. ఇది ఇప్పటికీ అనేక కుటుంబాలకు ఆదాయ వనరుగా ఉందని మోదీ తెలిపారు. అహల్యాబాయి అభివృద్ధి, పురోగతికి చిహ్నమని.. ప్రజలు ఇచ్చిందే మనకు సొంతమని ఆమె చెప్పారని మోదీ ప్రస్తావించారు. ప్రస్తుత ప్రభుత్వం నీటి సరఫరా, గ్యాస్ కనెక్షన్, విద్యుత్ సరఫరా, వైద్య సంక్షేమ పథకాల ద్వారా సమాజ పురోగతి కోసం కృషి చేస్తోందన్నారు మోదీ. గతంలో మహిళలు తమ అనారోగ్యాలను దాచుకునేవారు. తమ కుటుంబంపై భారం కాకూడదని భావించేవారు. కానీ, ఇప్పుడు ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా ఐదు లక్షల రూపాయల వరకూ వైద్య సహాయం పొందుతున్నారని మోదీ చెప్పారు. మూడు కోట్ల మహిళలను లఖ్‌పతి దీదీలుగా చేస్తామని మేము వాగ్దానం చేశాం. ఇప్పుడు వేలాది మంది మహిళలు స్వయం సహాయక బృందాలతో అనుసంధానమై ఉన్నారు. భారతదేశం గొప్ప సంస్కృతి కలిగిన దేశం. మన సంప్రదాయంలో సింధూరం నారీ శక్తికి చిహ్నం. శ్రీరాముడిని ఆరాధించడానికి హనుమంతుడు కూడా సింధూరం ఉపయోగించాడని ప్రధాని మోదీ ప్రస్తావించారు.

## దిగుమతి సుంకం తగ్గింపుతో ఆయిల్ పామ్ రైతులకు ఇబ్బందులు

**నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ**



**హైదరాబాద్, మే 31:** దిగుమతి సుంకం తగ్గింపుతో పామాయిల్ రైతులకు ఇబ్బందులు ఎదురవుతాయని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని తగ్గించాలనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని తప్పుబట్టారు. ఇప్పటికే దేశీయ ఆయిల్‌పామ్ రైతుల ప్రయోజనార్థం దిగుమతి సుంకాన్ని 27.5% నుంచి 40 శాతానికి పెంచాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తరపున అభ్యర్థించినప్పటికీ, దీనికి విరుద్ధంగా కేంద్రం దిగుమతి సుంకాన్ని తగ్గించడం బాధాకరమన్నారు. ఈ నిర్ణయం వల్ల ఆయిల్ పామ్ రైతులకు గెలల ధర తగ్గడంతో పాటు దీర్ఘకాలికంగా దేశీయ ఆయిల్ పామ్ సాగును తీవ్రంగా ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. క్రూడ్ పామ్ ఆయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు మంత్రి తుమ్మల శనివారం లేఖ రాశారు.

## ఫలించిన భారత్ దౌత్యం

**పాకిస్థాన్ ఉగ్రవాదుల మృతిపై సంతాపాన్ని ఉపసంహరించుకున్న కొలంబియా**

**న్యూఢిల్లీ, మే 31:** ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై భారత్ దాడుల తర్వాత అక్కడ మరణించిన వారికి సంతాపం వ్యక్తం చేస్తూ ఇచ్చిన ప్రకటనను కొలంబియా ఉపసంహరించుకుంది. వాస్తవాలు తెలుసుకొన్న ఆ దేశం ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న వైఖరికి బలమైన మద్దతు ఇస్తూ త్వరలో ప్రకటన విడుదల చేయనుంది. ఈ మేరకు ఉగ్రవాదంపై పాక్ వైఖరిని, ఆ దేశ కుతంత్రాలను వివరించేందుకు కొలంబియాకు వెళ్లిన ఎంపీ శశిథరూర్ నేతృత్వంలోని భారత బృందం దౌత్యం ఫలించింది. పర్యటనలో భాగంగా ఆ దేశ విదేశాంగ శాఖ ఉప మంత్రి రోసా విల్లావిసెన్సియోతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కొలంబియా వైఖరిపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. అసంతృప్తి తెలియజేశారు. పహల్గాం ఉగ్రదాడి, ఆ తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన పూర్తి వివరాలు తెలిపారు. విల్లావిసెన్సియో మాట్లాడుతూ 'భారత బృందం తెలియజేసిన అన్ని వివరాల పట్ల విశ్వాసంగా ఉన్నాం. ఉద్రిక్తతలు, వాస్తవ పరిస్థితి గురించి వివరణాత్మక సమాచారం తెలిసింది. కశ్మీర్‌లో ఏం జరిగిందో తెలుసుకున్నాం' అని పేర్కొన్నారు. శశిథరూర్ మీడియాతో మాట్లాడుతూ మనల్ని అసంతృప్తికి గురిచేసిన ప్రకటనను కొలంబియా ఉపసంహరించుకుందని తెలిపారు. భారత్ వైఖరిని సమర్థిస్తూ ఒక ప్రకటన విడుదల చేయనుందని పేర్కొన్నారు.

## మన యుద్ధ విమానాలు కూలటం నిజమే

### ఆరు ఫైటర్లను కూల్చామన్న పాక్ ప్రకటన మాత్రం తప్పు

**- చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ వెల్లడి - ఫైటర్లు కూలాయని తొలిసారి అధికారికంగా అంగీకారం**



**సింగపూర్, మే 31:** ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ యుద్ధ విమానాలను కోల్పోయిందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ అంగీకరించారు. ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయినదీ వెల్లడించలేదు. నాలుగు రాఫెల్‌లు సహా ఆరు ఫైటర్లను కూల్చామని పాకిస్థాన్ చెబుతున్నది మాత్రం తప్పు అని స్పష్టం చేశారు. ఎన్ని ఫైటర్లు కూలాయన్నది ముఖ్యం కాదని, ఎందుకు కూలిపోయాయన్నది కీలకమని పేర్కొన్నారు. తప్పు ఎక్కడ జరిగిందో వెంటనే గుర్తించి సరిదిద్దుకున్నామని.. తర్వాత రెండు రోజుల్లోనే అన్ని రకాల విమానాలు, ఆయుధాలతో కచ్చితమైన దాడులు చేసి పాక్‌ను దెబ్బకొట్టామని తెలిపారు. పాక్‌తో నెలకొన్న ఉద్రిక్తతల్లో భారత్ యుద్ధ విమానాలను కోల్పోయిందన్న అంశాన్ని అధికారికంగా అంగీకరించడం ఇదే తొలిసారి. శనివారం సింగపూర్‌లో జరిగిన 'షాంగ్రీ లా డైలాగ్ సెక్యూరిటీ ఫోరం' సదస్సుకు హాజరైన సీడీఎస్ అనిల్ చౌహాన్.. అక్కడ బ్లూమ్‌బర్గ్ టీవీకి, రాయిటర్స్‌కు విడిగా ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆరు భారత యుద్ధ విమానాలను కూల్చామని పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ చేసిన ప్రకటనను ప్రస్తావించగా.. "ఎన్ని విమానాలు కూలాయన్నది ముఖ్యం కాదు.. ఎందుకు కూలిపోయాయి, తప్పు ఎక్కడ జరిగిందన్నది ముఖ్యం. యుద్ధం జరిగినప్పుడు నష్టాలు ఉండక మానవు. మే 7న ఆపరేషన్ సిందూర్ మొదలైన సమయంలో భారత్‌కు కొంత నష్టం జరిగింది. ఆ నష్టాలకు కారణమేంటి, ఆ తర్వాత చేయాల్సినది ఏమిటి అనే దానిపై దృష్టిపెట్టాం. మేం చేసిన వ్యూహాత్మక తప్పిదం ఏమిటో వెంటనే గుర్తించి విశ్లేషించాం. దానిని వెంటనే సరిదిద్దుకున్నాం. రెండు రోజుల్లోనే అన్ని రకాల యుద్ధ విమానాలను ఆయుధాలతో రంగంలోకి తెచ్చాం" అని అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. అయితే ఇరు దేశాల మధ్య అణుయుద్ధం జరిగేటువంటి పరిస్థితి ఏదీ తలెత్తలేదని అనిల్ చౌహాన్ చెప్పారు. భారత్-పాక్ మధ్య అణుయుద్ధాన్ని ఆపానని, కాల్పుల విరమణకు ఒప్పించానని ట్రంప్ చేసిన వ్యాఖ్యలను తోసిపుచ్చారు.

### చైనా రక్షణ వ్యవస్థలు పనిచేయలేదు!

పాక్‌లోని కీలక ఎయిర్‌బేసలు, సైనిక స్థావరాల వద్ద గగనతల రక్షణ వ్యవస్థలు ఉన్నా.. వాటిని తప్పుదారి పట్టించి మరీ భారత్ దాడులు చేయగలిగిందని సీడీఎస్ అనిల్ చౌహాన్ చెప్పారు. పాకిస్థాన్ భూభాగంలో 300 కిలోమీటర్ల లోపలివరకు కూడా కేవలం ఒక మీటర్ తేడాతో కూడిన కచ్చితత్వంతో లక్ష్యాలను ధ్వంసం చేశామని వెల్లడించారు. పాక్‌కు చైనా అందించిన గగనతల రక్షణ వ్యవస్థలు పనిచేయలేదని పేర్కొన్నారు.

### యుద్ధం ముదిరి.. కాల్పుల విరమణ జరిగి..

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత్.. మే 7న అర్ధరాత్రి పాకిస్థాన్‌లోని 9 ఉగ్ర స్థావరాలపై దాడి చేసిన విషయం తెలిసిందే. దీనికి ప్రతిగా పాక్ పెద్ద సంఖ్యలో ఆయుధ డ్రోన్లు, స్వల్ప శ్రేణి క్షిపణులతో భారత్‌పై దాడికి ప్రయత్నించింది. వాటిని చాలా వరకు ఎదుర్కొన్న భారత్ మే 9వ తేదీన అర్ధరాత్రి 11 పాక్ ఎయిర్‌బేసలు, రాడార్, కమాండ్ కంట్రోల్ కేంద్రాలను ధ్వంసం చేసింది. దీనితో ఉద్రిక్తత మరింత పెరిగింది. ఇది పూర్తిస్థాయి యుద్ధంగా మారుతుందేమోనన్న సమయంలో.. ఒక్కసారిగా ఇరుపక్షాలు కాల్పుల విరమణ పాటించాలని నిర్ణయించాయి. మరోవైపు కాల్పుల విరమణ పాటించకపోతే భారీగా వాణిజ్య సుంకాలు విధిస్తామని తాను బెదిరించడంతోనే.. భారత్, పాక్ దిగొచ్చాయని ట్రంప్ పేర్కొన్నారు.

### అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ అభివృద్ధే

## మా అభిమతం : కేటీఆర్

**ఇంగ్లాండ్ :** దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా..




తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు %ూణఖూ% కి ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీఆర్, ఇంగ్లాండ్‌లో యూనివర్సిటీ, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీలో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్‌గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్‌తో పాటు ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కే పరిమితం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు ఉపయోగపడతాయన్నారు. భారతదేశంలో ఫార్ములా రేసింగ్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందన్నారు. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి కార్పోరేట్ దిగ్గజాలు తమ అతిపెద్ద కార్యాలయాలను హైదరాబాద్‌లో ప్రారంభించాయని గుర్తుచేశారు. తమ తొమ్మిదేండ్ల కాలంలో ఐటీ ఉద్యోగాలు, ఎగుమతులతో పాటు ఇతర రంగాల్లోనూ తెలంగాణ అద్భుతంగా పురోగతి సాధించిందన్నారు. ఐటీ, దాని అనుబంధ రంగాలతో పాటు ఆటోమొబైల్ వంటి ఇతర రంగాల్లోనూ మనదేశ యువత తమ ప్రతిభ, నిబద్ధతతో అద్భుతంగా రాణిస్తున్నారని కేటీఆర్ తెలిపారు.

# జనతా గెస్ట్ హౌస్‌లో డాక్టర్ షఫీ కార్డియాలజిస్ట్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం

**జనత గెస్ట్ హౌస్ యజమానులు హఫీస్ షాహిద్ అహ్మదవాజిద్ అడ్వకేట్ కృషితో తమ సొంత గెస్ట్ హౌస్ లో వైద్య శిబిరం**



తొలి సమయం వరంగల్ మే 31

వరంగల్ పోచమ్మ మైదాన్ మండీ బజార్ మద్రాసీ మజీద్ పక్కన ఉన్న జంతా గెస్ట్ హౌస్ లో మేడికవర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగింది. ప్రసిద్ధ కార్డియాలజిస్ట్ డాక్టర్ షఫీ ఈ శిబిరంలో రోగులను పరిశీలించారు. ఈ శిబిరం ద్వారా వరంగల్ నగరంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 220 మందికి పైగా సేవలు అందించడం జరిగిందని జనతా గెస్ట్ హౌస్ యజమాని షాహిద్ మరియు వాజిద్ తెలిపారు. ప్రతి ఒక్కరికీ సగటున రూ.4,000 విలువైన ఉచిత వైద్య సేవలు లభించాయి. ఈ శిబిరాన్ని జనాబ్ హాఫిజ్ షాహిద్ అహ్మద్ మరియు జనాబ్ వాజిద్ అహ్మద్ అడ్వకేట్ సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ షఫీ మాట్లాడుతూ, శరీరంలో గుండెకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉందని, అందరూ గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బజార్లలో లభించే ఆయిల్ పుడ్స దూరంగా ఉంచాలని, ప్రతిరోజూ వ్యాయామం చేయాలని, మద్యం మరియు డ్రగ్స్ వంటివి వదిలేయాలని ప్రజలకు సూచించారు. అనేక గుండె సంబంధిత సమస్యలతో వచ్చిన ప్రజలను ఆయన తనిఖీ చేసి, అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా శిబిరం ఇన్చార్జ్ సందీప్,జ్యోతి, ప్రేమలత, మోనికా, అపర్ణ, నాగరాజు హని మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**జూన్ 6నాటికి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కావాలి -హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**తొలి సమయం వరంగల్ మే 31**



హనుమకొండ: జిల్లాలో లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతంగా చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్లు, లబ్ధిదారుల ఎంపిక, పొజిషన్ సర్టిఫికెట్లు, రెవెన్యూ సదస్సులు, రాజీవ్ యువ వికాసం, టూబీహెచ్కె ఇళ్ళు,తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకంపై ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి గృహ నిర్మాణ శాఖ డిఈ సిద్ధార్థ నాయక్, ఆయా మండలాలలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతికి సంబంధించిన వివరాలను ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ కు వివరించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో మొదటి దశలో రూ. 50 వేలు, రూ.లక్ష లోపు రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికను జూన్ 9 నాటికి పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మండల స్థాయిలో పూర్తి చేసిన తర్వాత ఆ జాబితాను సబ్సిడీ రుణాల మంజూరు నిమిత్తం జిల్లా ఇన్చార్జి మంత్రి కి సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి పైలెట్ గ్రామాలలో ప్రారంభమైన ఇండ్ల నిర్మాణాల పనులను వేగంగా పూర్తయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపికను అధికారులు పూర్తి చేయాలన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రొసీడింగ్ పత్రాలు ఎమ్మెల్యేల చేతుల మీదుగా అందజేస్తారని, లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 6 నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావాలన్నారు. జూన్ 9 నాటికి 100% నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.ఎంపీడీవోలు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అదనంగా బఫర్ లిస్టు సిద్ధం చేయాలన్నారు. జూన్ 6 తేదీ నాటికి పైలట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలకు ముగ్గులు పోసి ప్రారంభించకపోతే తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు.ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు ఏఈలు సమన్వయంతో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జూన్ చివరి నాటికి ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలో పైలట్ మండలంగా ఎంపికైన నడికూడ మండలంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, నడికూడ తహసీల్దార్ రవీందర్ రెడ్డి ని ఆదేశించారు. దరఖాస్తుల విచారణ ప్రక్రియ ను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. జూన్ మూడో తేదీ నుండి ప్రారంభం కానున్న రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నియోజకవర్గాల్లోనూ నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్లు వై వి గణేష్, మేన శ్రీను, పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర జిల్లా అధికారులతో పాటు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీఎంలు పాల్గొన్నారు.

# ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే మా విధాన

## భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీ రామారావు

**మనదేశం మన రాష్ట్రం ఇవే మనకు గర్వకారణం కేటీఆర్**

**తొలి సమయం వరంగల్ మే 31**



అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం-పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తాను.ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీ లోని పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్ ని ప్రారంభించిన కేటీఆర్మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందిస్తున్న పీడీఎస్ఎల్బీఆర్ఎస్ హయాంలో ఆటోమోటివ్ హబ్ గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్-కేటీఆర్తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించాలి- కేటీఆర్దిగ్గజ కార్పొరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు. అధికారంలో ఉన్నా లేకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తా మన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీ లో ఏర్పాటుచేసిన పిడిఎస్ఎల్ (%ాతీఖుస్త్రమ్ఞఅషి ఐవంఅస్త్రఆ నాశీశ్రీబ్‌అశీఅం నాఅఎఅవస%) నాలెడ్జ్ సెంటర్ ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్..తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు %ాణఋూ% కి ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. %ాణఋూ% తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీఆర్, ఇంగ్లాండ్ లో యూనివర్సిటీ, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీ లో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్ కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్ గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్ తో పాటు ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కే పరిమితం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్ గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు ఉపయోగపడతాయన్నారు. భారతదేశంలో ఫార్ములా %జు% రేసింగ్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటుచేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందన్నారు. గూగుల్, అమెజాన్, ఫేస్ బుక్ వంటి కార్పొరేట్ దిగ్గజాలు తమ అతిపెద్ద కార్యాలయాలను హైదరాబాద్ లో ప్రారంభించాయని గుర్తుచేశారు. తమ తొమ్మిదేండ్ల కాలంలో ఐటీ ఉద్యోగాలు, ఎగుమతులతో పాటు ఇతర రంగాల్లోనూ తెలంగాణ అద్భుతంగా పురోగతి సాధించిందన్నారు. ఐటీ, దాని అనుబంధ రంగాలతో పాటు ఆటోమొబైల్ వంటి ఇతర రంగాల్లోనూ మనదేశ యువత తమ ప్రతిభ,నిబద్ధతతో అద్భుతంగా రానిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువత, విద్యార్థుల తో పాటు కంపెనీలు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. పిడిఎస్ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల మాట్లాడుతూ..కేటీఆర్ ఆలోచనలు, పనితీరు కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితం కాలేదన్నారు. ఆయన చేసిన పనులు, తీసుకొచ్చిన విధానాలు ముఖ్యంగా ఇన్నోవేషన్ రంగానికి చేసిన కృషి తో ఐటీ ఒక్కటే కాదు అనేక రంగాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా నిలబడిందన్నారు. అనేక దిగ్గజ కంపెనీలను హైదరాబాద్ కు రప్పించి తన పనితీరు ఆలోచనా ధృక్పథంతో గ్లోబల్ లీడర్ గా ఎదిగిన కేటీఆర్ చేతుల మీదుగా తమ నాలెడ్జ్ సెంటర్ ను ప్రారంభించుకోవడం తమ కంపెనీ కి అత్యంత గౌరవం అన్నారు క్రాంతి పుప్పాల. నాలెడ్జ్ సెంటర్ న్ను ప్రారంభించిన ఆనంతరం అక్కడ జరిగే కార్యకలాపాలను కేటీఆర్ పరిశీలించారు. తమ సంస్థ గురించి పిడిఎస్ఎల్ ప్రతినిధులు ఆయనకు వివరించారు. ఆ తరువాత కంపెనీ సిబ్బంది,ఉద్యోగులతో కేటీఆర్ ఇంటరాక్ట్ అయ్యారు.

# పేదింటి పెళ్లికి పెద్దన్నల ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట మే 31 తొలి సమయం న్యూస్**

బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన కురాము శంకరమ్మ రాములు గారి కూతురు కల్పన సాగర్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ రేక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబాలకు ఎన్నింటికో ఆర్థిక సాయం అందించినందుకు గాను శివకుమార్ గౌడు కు గ్రామస్తులందరూ కృతజ్ఞతలు తెలిపారు వివాహానికి హాజరైన వారిలో పసుల శ్రీనివాస్ పిట్టల ఇస్తారి కురాము కనకయ్య కురాము భాస్కర్ పాతకోటి సత్యయ్య ఖురాము రాములు పసుల పరశు రాములు కురామ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ గ్రహీతకు వరంగల్ స్వాగతం

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోమరపు లింగయ్య మాదిగ**



**తొలి సమయం దంతాలపల్లి మే 31**

దంతాలపల్లి మండలం నుండి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ కు భారత అత్యున్నత పురస్కారం పద్మశ్రీ పురస్కార గ్రహీత తన స్వస్థలం అయినటువంటి వరంగల్ కి వచ్చేస్తున్న సందర్భంగా స్వాగతం పలకడానికి దంతాలపల్లి మండలం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు బయలుదేరడం జరిగినది.

# మందకృష్ణ మాదిగకు స్వాగతం పలకడానికి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు




**బచ్చన్నపేట మే 31 తొలి సమయం న్యూస్**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఢిల్లీలో పద్మశ్రీ అవార్డు అందుకొని వరంగల్ గడ్డమీద అడుగుపెడుతున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలకడానికి బచ్చన్నపేట మండలం నుండి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ, జిల్లా కార్యదర్శి అల్వాల రాజు మాదిగ, బేడ బుడగ జంగాల మండల అధ్యక్షులు సరిపాటి రామదాసు, సీనియర్ నాయకులు నల్ల అంజయ్య,బంద రం చిరంజీవి మాదిగ,మాదిగ, పాకాల కుమారస్వామి మాదిగ, కొల్లూరు సంపత్ మాదిగ, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి రెడ్యానాయక్



**తొలి సమయం దంతాలపల్లి మే 31**

దంతాలపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కొమ్మినేని వెంకన్న కుమారుడు ప్రశాంత్ వివాహ వివాహ వేడుకకు మాజీ మంత్రి డి ఎస్ రెడ్డి నాయక్ హాజరైనాడు. నూతన వధూవరులు ప్రశాంత్ వర్షిత లను ఆశీర్వదించాడు ఈ కార్యక్రమంలో రాము గౌడ్, వెంకన్న , లక్ష్మణమూర్తి ,ఆది మల్లయ్య, మోహన్ రావు, ఉమేష్ నరేష్ సత్యనారాయణ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇనుగుర్తి మండల అభివృద్ధికి 1 కోటి 25 లక్షలు మంజూరు చేసిన ఎంపీ రవిచంద్ర



**తొలి సమయం వరంగల్ మే 30**
మండల అభివృద్ధి ధ్యేయంగా పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటున్న వద్దిరాజు సోదరులు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన స్వగ్రామమైన మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల అభివృద్ధికి ఎంపీ నిధుల నుండి కోటి 25 లక్షల రూపాయలను మంజూరు చేశారు. నిధుల విడుదలకు సంబంధించిన వివరాలను ఎంపీ రవిచంద్ర తన సహోదరుడు వద్దిరాజు కిషన్ ఇనుగుర్తి మండల కేంద్రంలో ప్రకటించడం జరిగింది. ఇనుగుర్తి కి 20 లక్షల రూపాయలు, చిన్ననాగారంకు 20 లక్షల,కోమటిపల్లి కి 25 లక్షలు, తారా సింగ్ తండాకి 20 లక్షలు,చిన్న ముప్పారం, మీట్యా తండాకు 10 లక్షలు, పెద్ద తండా కు 5 లక్షలు, లక్ష్మీపురానికి ఐదు లక్షలు, పాత తండాకి ఐదు లక్షలు, రూపాయలు తన యొక్క ఎంపీ నిధులని మంజూరు చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర .. మహబూబాబాద్ జిల్లా అభివృద్ధిలో తన వంతు భాగంగా తన పుట్టిన ఊరు అయినటువంటి ఇనుగుర్తి గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాలు కూడా అభివృద్ధిలో ముందడుగు వేయాలని సంకల్పంతో ఈ నిధులు విడుదల చేయడం ఈ నిధుల విడుదలకు కృషి చేసినటువంటి మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోతు కవిత. స్థానిక ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ లకి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు స్థానిక బిఆర్ఎస్ నాయకులు.. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ దీకొండ వెంకన్న, బొమ్మెర రామ్మూర్తి,గుండా వెంకన్న, కీసరబోయిన విజయ్ యాదవ్, నీలం నాగయ్య,నారాయణరెడ్డి, రాజు నాయక్,నరేష్ నాయక్, బేధమల్లు చంద్రయ్య, మహేష్,పింగిలి శ్రీనివాస్, పప్పుల వెంకన్న, మండల ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పాల్గొన్నారు

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెడలు వంచుదాం

## ఉద్యమాలతో కార్మికుల హక్కులు సాధించుకుందాం

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,బీ ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

**తొలి సమయం వరంగల్ మే 31**



కార్మికుల సంక్షేమాన్ని కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని మండి పడ్డారు. దేశంలోనూ రాష్ట్రంలోనూ కార్మికుల హక్కుల సాధన కోసం ప్రభుత్వాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్మించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.కార్మిక మాసోత్సవాల్లో భాగంగా బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మృతివనం ఏకశిలా పార్కు వద్ద వివిధ కార్మిక సంఘాలతో కలిసి దాస్యం వినయ్ భాస్కర్ నేతృత్వంలో ధర్నా కార్యక్రమాన్ని శనివారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూబిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు.కార్మికులు ఎదుర్కొంటోన్న వివిధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలన్న ఉద్దేశంతోనే ధర్నా చేస్తున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వేలాది మంది చిరు వ్యాపారుల కుటుంబాలను మున్సిపల్ అధికారులు,ట్రాఫిక్ పోలీసులు వేధించడాన్ని ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారుల రక్షణ కోసం నాడు చట్టం తెచ్చేలా భారత రాష్ట్ర సమితి ఎంపీలు ఒత్తిడి తెచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలనలో మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ పాలనలో వీధి వ్యాపారులకు అనేక రుణాలను,వెండింగ్ జోన్లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.నాడు తెచ్చిన 2014 చిరు వ్యాపారుల రక్షణ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, వరంగల్ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక మంత్రిని కూడా నియమించకుండా ఏడాదిన్నర పాలన సాగించేసిందంటేనే కార్మికులపై వారికున్న చిత్తశుద్ధి అర్థం అవుతోందన్నారు. కార్మికులకు ఏమీ చేయని కాంగ్రెస్ భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను మాత్రం మళ్లించేసి కార్మికులను ముంచిందని మండిపడ్డారు. అసంఘటిత, సంఘటిత రంగంలోని కార్మికులకు సామాజిక,ఆర్థిక భద్రతలు కల్పించడంతో పాటు వారికి ఇఎస్ఐ సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక భవన్ కోసం కేటాయించిన 2600గజాల స్థలంలో కార్మిక భవనం నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని సూచించారు. బీడీకార్మికుల పింఛను విధానంలో 2014 అనే కటాఫ్ ను ఎత్తివేయాలన్నారు. స్కీమ్ వర్కర్లకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు 26వేల రూపాయల పింఛను అందించాలన్నారు. జూన్ 9న దేశ వ్యాప్తంగా జరుగుతోన్న సార్వత్రిక సమ్మెలో ప్రతీ ఒక్క కార్మిక సంఘం..ప్రతీ కార్మికుడూ పాల్గొని దాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. పోరాటాలతోనే మన హక్కులు సాధించుకోగలం.. ఉద్యమాలతోనే నిరంకుశ ప్రభుత్వాల మెడలు వంచగలం అని వినయ్ భాస్కర్ ఉద్వేగ పూరితంగా పిలుపు నిచ్చారు. రానున్న రోజుల్లో కార్మికుల సమస్యలపై రక రకాల ఉద్యమాలతో దూసుకుపోదామని ఆయన అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పొట్ట కొట్టిందని అన్నారు. ఆటో కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు సంవత్సరానికి 12,000 రూపాయల నగదును భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమం లో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, కార్యక్రమ కన్వీనర్ నాయిని రవి ఎంజాల మల్లేశం, ఈసంపల్లి సంజీవ,రవీందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,జయరాం, తేలు సారంగపాణి,రఘుపతి రెడ్డి, శివకుమార్, కాటపురపు రాజు, రాజారపు రాజు, బిక్షపతి, రఘు, కృష్ణ, రాజు, ఎండి ఇస్మాయిల్, గుంజ స్వామి, కొండయ్య రవి, మా తెలంగాణ ఆటో యూనియన్ నాయకులు ప్రతాపరుద్ర ఆటో యూనియన్ నాయకులు భవన నిర్మాణ రంగ 14 రంగాల నాయకులు చిరు వ్యాపారులు,పెద్ద ఎత్తున కార్మిక నాయకులు కార్మికులు హాజరయ్యారు.

# ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం

## న్యాయ సేవాధికార సంస్థలు సంయుక్తంగా పొగాకు నిరోధక

## అవగాహన కార్యక్రమాని న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో నిర్వహించడం జరిగింది




**తొలి సమయం వరంగల్ మే 31**
నేడు ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా వరంగల్ మరియు హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థలు సంయుక్తంగా పొగాకు నిరోధక అవగాహన కార్యక్రమాని న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ హనుమకొండ జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణాదేవి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రిబ్యునల్ కోర్ట్ న్యాయమూర్తి నారాయణ బాబు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయికుమార్, క్షమాదేశ్ పాండే, ఇతర న్యాయమూర్తులు, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస.శ్రీధర్, హనుమకొండ జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.ఏ.అప్పయ్య, మెడికల్ ఆఫీసర్ డా.మోహన్ సింగ్, డా. శ్రీనివాస్, పల్మనాలజిస్ట్ డా.పూర్ణచంద్ తదితరులు పాల్గొన్నారు.ఈ అవగాహన సదస్సులో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "పొగాకు ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా పర్యావరణాన్ని కూడా అనేక విధాలుగా చెడుగా ప్రభావితం చేస్తుంది అని తెలిపారు. పొగాకు వినియోగదారులలో అవగాహన కల్పించడం మరియు దానిని మానేయడానికి తగిన కారణాలను అందించేందుకు కృషి చేయాలన్నారు.పొగాకు కోరికను అధిగమించడానికి తన దృష్టి మరల్చుకుని పొగ రహిత ప్రాంతానికి వెళ్లడం, వ్యాయామం ఒత్తిడిని తగ్గించడానికి యోగా మరియు సంగీతం వంటి ప్రత్యామ్నాయ సడలింపు పద్ధతులను ప్రయత్నించాలని సూచించారు.హనుమకొండ ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "పొగాకు వినియోగం వలన కలిగే చెడు ప్రభావాలను వివరించారు. పొగాకు వాడకం గుండె మరియు ఊపిరితిత్తులను ప్రభావితం చేసే వ్యాధులకు దారితీస్తుంది, ధూమపానం గుండెపోటులకు ప్రధాన ప్రమాద కారకంగా ఉంటుంది కనుక పొగాకు కు దూరంగా ఉండటం మంచిదని సూచించారు.ముఖ్యంగా యువత పొగాకునకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ఈ సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరితో న్యాయమూర్తులు పొగాకు రహిత ప్రతిజ్ఞను చేపించడం జరిగింది.ఇట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్, హనుమకొండ జిల్లాలు.

## దేశినేని హనుమంతరావు మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించిన

# వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య




**తొలి సమయం వరంగల్ మే 31**
సీనియర్ నాయకులు దేశినేని హనుమంతరావు అకాల మరణం పట్ల వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రగాఢ సంతాపం ప్రకటించారు.చిన్ననాటి నుండి తమ కుటుంబంలో ఒకరిగా, వ్యక్తిగతంగానే కాకుండా రాజకీయంగా తనను ప్రోత్సహించిన వ్యక్తిని కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. అత్యంత ఆప్తులు అయిన హనుమంతరావు గారు ఇక మన మధ్యలో లేడు అనే నిజాన్ని నమ్మలేక పోతున్నానని బాధాతప్త హృదయంతో తెలిపారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. హనుమంత రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.

## ఎంపీ రవిచంద్ర సన్నిహితుని కొడుకు

# స్వర్గీయ అశోక్‌కు ఘన నివాళులు



**తొలి సమయం వరంగల్ మే 31**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అన్నలు వద్దిరాజు కిషన్,వద్దిరాజు దేవేందర్ తదితర ప్రముఖులతో కలిసి తన స్వగ్రామం ఇనుగుర్తికి చెందిన సన్నిహితుడు సత్తూరి యాదగిరి పెద్ద కుమారుడు స్వర్గీయ అశోక్ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు. అశోక్ అస్వస్థతకు గురై మే నెల 21వతేదీ బుధవారం మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా శనివారం అశోక్ దశదిన కర్మకాండ ఇనుగుర్తిలో జరిగింది.ఈ కార్యానికి ఎంపీ వద్దిరాజు తన అన్నలు కిషన్, దేవేందర్, సన్నిహితులు మర్రి రంగారావు తదితర ప్రముఖులతో కలిసి హాజరై అశోక్ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.ఆయన తల్లిదండ్రులు యాదగిరి, సుజాత ,భార్య,పిల్లలను ఎంపీ రవిచంద్ర తన సోదరులతో కలిసి ఓదార్చారు, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సూపర్ స్టార్ రజనీకాంత్ ఒడిలో కూర్చున్న ఈ పిల్లవాడు మహమ్మద్ యాసీన్

**తొలి సమయం వరంగల్ మే 31**



తమిళనాడులో నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమయ్యాడు మహమ్మద్ యాసిన్ అనే బాలుడికి రోడ్డుపై 50 వేల రూపాయలు దొరికినవి అతను నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆ డబ్బును పోలీసు అధికారికి ఇచ్చి నాకు ఈ డబ్బు రోడ్డుపై దొరికింది దీని యజమాని ఎవరో కనుగొని దానిని తిరిగి వారికి ఇవ్వండి అని అన్నాడు దానికి పోలీస్ అధికారి ఆ పిల్లవాడిని ఈ డబ్బును నువ్వు ఎందుకు ఉంచుకోలేదని అడిగాడు.అంటే దానికి యాసిన్ ఈ డబ్బు ఎవరో కష్టపడి సంపాదించిన డబ్బు నాది కాదని దానిని నా దగ్గర ఎలా ఉంచుకోగలనని బదులిచ్చారు.అతని నిజాయితీని మెచ్చిన పోలీసు అధికారి నీకు నీకు ఏదైనా కోరిక ఉంటే చెప్పమని యాసిన్ ను అడిగాడు వెంటనే యాసిన్ నాకు సూపర్ స్టార్ రజనీకాంత్‌ను కలవాలనే కోరిక ఉందని చెప్పాడు.వెంటనే పోలీసులు ఇట్టి విషయాన్ని సూపర్ స్టార్ రజనీకాంత్ కు తెలియజేయగా అందుకు స్పందించిన రజనీ కాంత్ యాసిన్ ను తన వద్దకు తీసుకు రమ్మని తెలిపారు.ఈ సందర్బంగా రజనీకాంత్ ఆ పిల్లవాడి తల్లిదండ్రులకు ఈ పిల్లవాడి చదువు ఖర్చులన్నింటినీ తాను భరిస్తానని వాగ్దానం చేశాడు.అతను ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పాఠశాల/కళాశాలలో చదువు కోవచ్చని తెలిపారు.ఇప్పటి నుండి నేను ఈ బిడ్డను నా సొంత కొడుకులా చూసుకుంటానన్నారు నిజాయితీ అనేది పుట్టుకతోనే ఉంటుంది, కులం మరియు మతం ద్వారా కాదని సూపర్ స్టార్ రజనీకాంత్ అన్నారు

# ఘనంగా భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ శ్రీ తాత మధుసూదన్ జన్మదిన వేడుకలు



**తొలిసమయం, ఇల్లందు.మే, 31.**
ఈరోజు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ శ్రీ తాతా మధుసూదన్ గారి జన్మదిన సందర్భంగా పురస్కరించుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు మరియు మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీ దిండిగాల రాజేందర్ గారి ఆధ్వర్యంలో వారి కార్యలయం నందు భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి %మీాజ% తాతా మధుసూదన్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వారు భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించి పార్టీకి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు....బిఈ కార్యక్రమంలో,మహమ్మద్ జాఫర్ హుస్సేన్, అబ్దుల్ నబీ, గిన్నారపు రాజేష్, సాతాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, సనా రాజేష్, భూకే సురేష్, రామ్ లాల్ పాసి, నీలం రాజశేఖర్, ఎస్.కె, చాంద్ పాషా కడగంచి వీరస్వామి, పరికపల్లి రవి, ములుగుండు ఉపేందర్, మునిగంటి శివ, ఎస్కే ఇమ్రాన్, బజారు సత్యనారాయణ, పూదిరి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# ఇల్లందు ఆర్టీసీ బస్టాండ్ బురదమయం

**చినుకు పడితే చిత్తడి అధికారులు చూస్తూ ఉన్న పట్టించుకోని వైనం**



**తొలిసమయం, ఇల్లందు.మే, 31.**
బస్టాండ్ లోకి వెళ్లాలంటే ప్రయాణికులు భయంతో గురవుతున్నారు . ఎక్కడ గోతులు ఉంటాయో ఎక్కడ పడిపోతారో అని అయోమయంలో ఉన్నారు దీంతోపాటు వచ్చి పోయే బస్సులు కూడా ఈ బురదలో నుంచే వెళ్లాల్సిన పరిస్థితి దాంతోపాటు పక్కన నుంచి వెళ్లాలంటే ఈ బురద నీళు ఎక్కడ పడతాయో వాహనదారులు, కాలినడక నడిచేవాళ్ళు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు పట్టించుకోని ఈ సమస్యను వెంటనే చేయగలరని ప్రయాణికులు కోరుకుంటున్నారు..

## అంకమ్మ తల్లి దేవాలయానికి రు. లక్ష విరాళం అందజేసిన దొంతుల నరేష్ కుమార్



**తొలిసమయం, సుజాతనగర్, మే 31 :**
సుజాతనగర్ మండలంలోని రాఘవపురం గ్రామంలో భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతున్న అంకమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి దొంతుల చిన్ననాగయ్య కుమారుడు దొంతుల నరేష్ కుమార్ లక్ష రూపాయలను దేవాలయ కమిటీ పెద్దలకు అందజేశారు. ఆ దేవాలయ అభివృద్ధిలో భాగంగా దేవాలయ చుట్టుప్రక్కల ఇనుప డ్రిల్స్ తయారు చేపిస్తామని ఆలయ పూజారి జనార్ధన శర్మ తెలిపారు. దొంతుల నరేష్ కుమార్ ఆలయనికి విరాళం ప్రకటించడంతో గ్రామస్తులు అభినందినలు తెలిపారు. జనార్ధన శర్మ మాట్లాడుతూ దైవభక్తి తో విరాళం రూపంలో ఎవరికి తోచినంత వారు సహాయం చేస్తే అంకమ్మ తల్లి దేవాలయ మరింత అభివృద్ధికి చేసే బాటలు వేసే విధంగా తయారు చేస్తామన్నారు.

## అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

**ఐ అండ్ పి ఆర్ లో రాజ్ కుమార్ మంచి పేరు సంపాదించుకున్నారు..**

**కరీంనగర్ సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జీ లక్ష్మణ్ కుమార్**



**కరీంనగర్ బ్యూరో, మే 31,**
ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు అత్యుత్తమ సేవలు అందించినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఇందుకు గత 36 సంవత్సరాలుగా పలుచోట్ల పనిచేసి అటు అధికారులు ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకొని పదవి విరమణ పొందిన రాజకుమార్ నిదర్శనమని తెలిపారు. కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దామ రాజ్ కుమార్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ లోని సప్తగిరి కాలనీలో ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సమాచార శాఖలో పని చేయడం ఒక గొప్ప అదృష్టమని, ఈ శాఖలో పని చేయడం వల్ల అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తే భాగ్యం కలుగుతుందన్నారు. జూనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్ కరీంనగర్ కార్యాలయంలో వృత్తి నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వర్తించారని, అటు అధికారులు ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. సౌమ్యుడిగా, వివాద రహితుడిగా తన పని తాను చేసుకుంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, ఇలా నిబద్ధతతో విధులు నిర్వర్తించేవారు చాలా అరుదుగా ఉంటారని పేర్కొన్నారు. ఇన్ని రోజులు ఉద్యోగం పట్ల అంకితభావంతో పనిచేసిన రాజకుమార్ ఇకపై కుటుంబ సభ్యులతో మెదులుతూ ప్రశాంతమైన జీవనం సాగించాలని లక్ష్మణ్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా కరీంనగర్ సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, అధికారులు, సిబ్బంది రిటైర్డ్ అధికారులు, బంధుమిత్రులు రాజ్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం, గ్రామసభల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు**

**వనమహోత్సవం నిర్వహణకు సిద్ధంగా ఉండాలి, జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**తొలి సమయం మహబూబాబాద్ మే31**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం పై గ్రామ రెవెన్యూ సభలు, దరఖాస్తుల స్వీకరణ, నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, వనమహోత్సవం నిర్వహణకు సిద్ధంగా ఉండాలనీ,ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలకు ఏర్పాట్లు చేయాలని, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,అన్నారు శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో డిఎఫ్ఓ విశాల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్ కృష్ణవేణి, లతో కలిసి జిల్లాలోని తహసిల్దారులతో రెవెన్యూ గ్రామసభల నిర్వహణ, రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు, వన మహోత్సవం లక్ష్యాలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా రైతులకు, ప్రజలకు న్యాయమైన, వేగమైన, సేవలు అందించాలని, ఉద్దేశంతో ప్రభుత్వం జూన్ 3 తేదీ నుండి 20వ తేదీ వరకు రెవిన్యూ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, భూ సమస్యలు పరిష్కారానికి రైతులు తమ దరఖాస్తులను ఇవ్వాలని కోరారు,అందుకు రెవెన్యూ యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని , ప్రత్యేక హెల్ప్ డెస్క్, ఉద్యోగులను నియమించి దరఖాస్తు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు,దరఖాస్తు ఫారాలను ముందుగానే కేంద్రాలలో సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు,తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లో నిర్వహించే వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, హాజరు కానున్నట్లు తెలిపారు,ప్రోటోకాల్ ప్రకారం పక్కాగా అమలు చేయాలని, వేడుకలకు వచ్చే అతిథులు, ప్రజల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక ప్రసంగం సిద్ధం చేయాలని సూచించారు,ప్రాంగణంలో శానిటేషన్, సౌండ్ సిస్టం, సాంస్కృతిక కార్యక్రమాలు షామియానాలు, చైర్స్, త్రాగునీరు, స్నాక్స్, డెకరేషన్స్, తదితర అంశాలు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి వేడుకలు విజయవంతం చేయాలని తెలిపారు,జిల్లాలో వన మహోత్సవం నిర్వహణకు అన్ని విభాగాలు సిద్ధంగా ఉండాలని, జిల్లాకు కేటాయించిన లక్ష్యం 50. లక్షల 13 వేల, 500 కాగా అన్ని విభాగాల వారు ఈ లక్ష్యాలను వారికి కేటాయించిన ప్రకారం పక్కాగా పూర్తి చేయాలని తద్వారా జిల్లాను హరితవనంగా మార్చుటకు అందరూ కృషి చేయాలని సూచించారు,ఈ సమావేశాలలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు,డిపిఓ హరిప్రసాద్, డిఏఓ విజయనిర్మల, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిఈఓ రవీందర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులు, తహసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.భూభారతి రెవెన్యూ సదస్సులపై సమావేశం

# అన్ని అనుమతులున్నా కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు

**శ్రీ రాగా స్కూల్ యాజమాన్యం : మల్లారపు వరప్రసాద్, కవిత**




**తొలిసమయం, కొత్తగూడెం, మే 31** :స్థానిక మెదర బస్తి లోనీ శ్రీ రాగా స్కూల్ పై బీసీ సంఘ నాయకులు చేసిన ఆరోపణలు అన్ని అబద్ధాలే అంటూ శ్రీ రాగా స్కూల్ మెనేజ్మెంట్ వర ప్రసాద్ , కవిత ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ రాగా స్కూల్ మాస్టర్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా నడుస్తుందని, ఈ సొసైటీ 2008లో రిజిస్ట్రేషన్ చేయించామని, రిజిస్ట్రేషన్ నెంబర్ 251 గా నమోదు అయ్యిందని, అంతేగాక శ్రీ రాగా స్కూల్ పెరుమీద 2010లో ప్రభుత్వ గుర్తింపు పొందామని ప్రభుత్వ గుర్తింపు నెంబర్ 5615/బి1/2010 గా ఉందని, మళ్ళీ 2020లో ప్రభుత్వ గుర్తింపును రెన్యువల్ చేశామని శ్రీ రాగా స్కూల్ కి 2030 వరకు ప్రభుత్వ పర్మిషన్ ఉందన్నారు. ఈ విషయాలన్నీ తెలుసుకోకుండా బీసీ సంఘం అధ్యక్షులు పామర్తి అంకినీడు ప్రసాద్ మాపై తప్పుడు ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. అంతేకాక శ్రీ రాగా స్కూల్ బిల్డింగు వారిదే అని అంకినీడు ప్రసాద్ 10 సం..లు లీజు కి అగ్రిమెంట్ చేసి మళ్ళీ ఇప్పుడు వేరే వారికి సదరు బిల్డింగు ను 5 సం..లీజుకు ఇచ్చారని ఆరోపించారు. అందువల్ల అతనిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోబోతున్నట్టు తెలిపారు. బీసీ సంఘ అధ్యక్షులు వేరే కొందరు అతీతశక్తులతో కలిసి ఇటువంటి మోసాలు చేస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తప్పక తీసుకుంటామన్నారు. శ్రీ రాగా స్కూల్ కు అన్ని అనుమతులు, గుర్తింపులు ఉన్నాయని క్రొత్తగా అడ్మిషన్స్ తీసుకుంటున్నామని, విద్యార్థుల తల్లితండ్రులు ఇటువంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు..

# నక్సలిజాన్ని వామపక్షాన్ని అంతం చేయడం. ఎవరికి సాధ్యం కాదు

**బిజెపి పరిపాలనపై సిపిఐ జాతీయ నాయకులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి ధ్వజం.**




**సుల్తానాబాద్ మే 31** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సుల్తానాబాద్ మండల నాలుగవ మహాసభ కనుకుల గ్రామం గోపికృష్ణ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. మహాసభకు ముందు అరుణ పతాకాన్ని సిపిఐ జాతీయ నాయకులు కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. మహాసభ అమరవీరులకు సంతాపం ప్రకటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ మహాసభకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కడారి సునీల్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ నాయకులు మాజీ శాసనసభ ఫ్లోర్ లీడర్ కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి గారు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్ గారు సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాంద్ర సదానందం గారులి మహాసభలో పాల్గొనే ప్రసంగించడం జరిగింది. మహాసభ ముఖ్య అతిథిగా విచ్చేసిన కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ దేశంలో దోపిడీ పీడన వ్యవస్థ ఉన్నంతకాలం నక్సలి జాన్ని వామపక్షాన్ని అంతం చేయడం నిర్మూలించడం ఎవరికి సాధ్యపడదని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న నరహంతక ఫాసిస్ట్ రాక్షస విధానాన్ని తీవ్రంగా ఖండించారు. నక్సలిజాన్ని వామపక్షాన్ని అంతం చేయడానికి ముందు. వారు ఏ ఆశయ సాధన కోసం ఏ సమసమాజ సాధన కోసం దశాబ్దాల కాలం నుంచి పోరాటం చేస్తున్నారో ముందు ఆ సమస్యలు నిర్మూలించండి అని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి హితవు చెప్పారు. కార్మికులు కర్షకులు పీడత తాడిత ప్రజానీకానికి కమ్యూనిస్టు పార్టీ అండగా పోరాటాలు చేస్తుందని 100 సంవత్సరాలు దాటి అమరులు అందించిన ఆశయ సాధన కొరకై పోరాటాలు చేస్తూనే ఉంటుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆర్ గ్యారంటీలను అమలు చేయకపోతే ఇబ్బందులు ప్రభుత్వానికి ఎదురు కాక తప్పదని ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో అనవసరపు అడ్డగోలు కోరీలు పెట్టి దాటవేయడం మంచిది కాదని ప్రభుత్వానికి సూచించారు.ఈ మహాసభలో పూసల రమేష్ మినుగు సధాకర్,వెంకటేష్,రాజమల్లు, పెరిక కనకయ్య, జెట్టి సంపత్, బొజ్జ రవి, బొజ్జ సతీష్,మద్రి రాజు, సొల్లురి శ్రీనివాస్, సుఖ మల్లయ్య,శారద,లక్ష్మి,కేతమ్మ, కొమురక్క,కనకమ్మ, 23 గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు యూనియన్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101